
మనం

కడప | అన్నమయ్య



# శ్రీశ్రీశ్రీ అంకాలమ్మ దేవత తిరుణాళ్ళ మహోత్సవంలో యల్లటూరు శ్రీనివాసరాజు


రాజంపేట జూన్ 6(మనం న్యూస్) ఊటుకూరు గ్రామంలో ప్రతి సంవత్సరం అత్యంత వైభవంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించే శ్రీశ్రీశ్రీ అంకాలమ్మ దేవత తిరుణాల మహోత్సవంలో జనసేన నేత యల్లటూరు శ్రీనివాసరాజు పాల్గొన్నారు. గ్రామ పెద్దలు, యువత, జనసేన నాయకులు మరియు గ్రామస్తుల ప్రత్యేక ఆహ్వానం మేరకు మహోత్సవానికి హాజరైన శ్రీనివాసరాజుకి గ్రామ ప్రజలు ఘన స్వాగతం పలికారు. మేళతాళాలు, బాణసంచా ప్రదర్శనలు, పూల వర్షం మధ్య ఆయనకు అపూర్వ ఆత్మీయతతో స్వాగతం అందించారు. అనంతరం శ్రీ అంకాలమ్మ తల్లిని దర్శించుకున్న శ్రీనివాసరాజు గారు ప్రత్యేక పూజల్లో పాల్గొని, అమ్మవారి ఆశీస్సులతో గ్రామ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, ఐశ్వర్యాలతో జీవించాలని ప్రార్థించారు. గ్రామాభివృద్ధి, ప్రజల సంక్షేమం, యువత పురోగతి కోసం అమ్మవారి కృప ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో సంప్రదాయాలు, సంస్కృతి, ఆధ్యాత్మిక విలువలను పరిరక్షించే ఇటువంటి మహోత్సవాలు సామాజిక ఐక్యతను మరింత బలోపేతం చేస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ





నాయకులు, జనసైనికులు, వీర మహిళలు, గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు మరియు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని మహోత్సవాన్ని విజయవంతం చేశారు.







# క్రీడలతో శారీరిక, మానసిక ఉల్లాసం

## తెదేపా నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు

## మెగా క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించిన చమర్తి జగన్ మోహన్ రాజు

వీరబల్లె జూన్ 6(మనం న్యూస్) క్రీడలు శారీరిక దృఢత్వంతో పాటు, మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్‌రాజు పేర్కొన్నారు. శనివారం నాడు వీరబల్లె మండలం నందు పర్యటిస్తూ స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు జెఎంఆర్ మెగా యూత్ టోర్నమెంట్ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా విచ్చేసి టోర్నమెంట్ కార్యక్రమాన్ని జగన్ మోహన్ రాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా చమర్తి మాట్లాడుతూ చిన్నతనం నుంచే క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలన్నారు. పట్టుదల ఉంటే ఏదైనా



సాధించవచ్చునని జగన్ మోహన్‌రాజు తెలియజేశారు. అదేవిధంగా ఆయన మాట్లాడుతూ క్రీడా పోటీల్లో ప్రతి ఒక్కరు గెలుపు ఓటములను పట్టించుకోకుండా క్రీడా స్ఫూర్తిని చాటాలని చమర్తి తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ క్రీడల్లో ముందుకు సాగాలంటే సాధననే ముఖ్యమని జగన్ మోహన్ రాజు తెలిపారు. అంతకుముందు టోర్నమెంట్ ను ప్రారంభించి సరదాగా కాసేపు క్రికెట్ ఆడుతూ క్రీడాకారులను చమర్తి అబ్బురపరిచారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట పార్టీ ముఖ్య నాయకులు/యువత/టోర్నమెంట్ ఆర్గనైజర్లు /క్రీడాకారులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.





# యోగాంధ్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి:కలెక్టర్

కడప జూన్ 06 (మనం న్యూస్) : ఈ నెల 7వ తేదీన ఒంటిమిట్ట శ్రీ కోదండరామ స్వామి దేవస్థానం ప్రాంగణంలో నిర్వహించే యోగాంధ్ర 2026 కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి పిలుపునిచ్చారు. రెండు వారాల పాటు యోగాంధ్ర- 2026 పై నిర్వహించే వివిధ కార్యక్రమాల నిర్వహణపై.. శనివారం జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి టెలీ కాన్ఫరెన్స్ ద్వారా సంబంధిత శాఖల అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ 12వ యోగా దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం.. పర్యాటక



ప్రసిద్ధ ప్రదేశాలలో యోగ ప్రదర్శనల కార్యక్రమాల నిర్వహణలో భాగంగా ఈ నెల 7వ తేదీన ఒంటిమిట్ట శ్రీ కోదండరామ స్వామి దేవస్థానం ప్రాంగణంలో యోగాంధ్ర-2026 ప్రారంభోత్సవ కార్యక్రమం జరగనుందన్నారు. ఈనెల 7వ తేదీ నుండి 21వ తేదీ వరకు "యోగాంధ్ర- 2026" పక్షోత్సవాల్లో నిర్వహించే అన్ని కార్యక్రమాలను పక్కాగా నిర్వహించాలన్నారు. యోగా శిక్షణ కోసం జిల్లాలోని ప్రజలందరూ రిజిస్ట్రేషన్ చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జూన్ 21వ తేదీన జరిగే అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని.. ఈ కార్యక్రమం రూపుదిద్దుకుందన్నారు.

# రైజింగ్ రాయలసీమతో అభివృద్ధికి కొత్త దిశ

## రాష్ట్ర మంత్రులు వై సత్యకుమార్, టి.జి. భరత్ వెల్లడి

## రాబోయే 20 ఏళ్లలో కడప దేశానికే అభివృద్ధి కేంద్రంగా రాయలసీమ జిల్లా కలెక్టర్

## పెట్టుబడులు, పరిశ్రమలే రాయలసీమ భవిష్యత్తుకు బలమైన పునాది

కడప జూన్ 6 (మనం న్యూస్) : రాయలసీమను కరువు, వలసల ప్రాంతంగా కాకుండా పరిశ్రమలు, పెట్టుబడులు, ఉపాధి అవకాశాలకు కేంద్రంగా తీర్చిదిద్దడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి వై. సత్యకుమార్, రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్య శాఖ మంత్రి టి.జి. భరత్ స్పష్టం చేశారు. శనివారం కడపలోని జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో.. రాయలసీమ ప్రాంత అభ్యున్నతి, పారిశ్రామిక వికాసం, పెట్టుబడుల ప్రోత్సాహం, నవకల్పనలపై చర్చించేందుకు సమర్థ్ రీసెర్చ్ అండ్ రిసర్జెన్స్ ఆధ్వర్యంలో "రైజింగ్ రాయలసీమ - ఇండస్ట్రీ, ఇన్నోవేషన్ అండ్ ఇన్వెస్ట్‌మెంట్" సదస్సు ఘనంగా నిర్వహించారు. ఈ సదస్సుకు రాష్ట్ర వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి వై. సత్యకుమార్, రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్య శాఖ మంత్రి టి.జి. భరత్, జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి లతో పాటు ప్రభుత్వ విప్, జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి, ఎమ్మెల్సీ రామ్ గోపాల్ రెడ్డి, ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అలాగే.. ల్ వైఎస్సార్ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ యూనివర్సిటీ వైస్ చాన్సలర్ డాక్టర్ బి. జయరామిరెడ్డి, భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పి.వి.ఎన్. మాధవ్, సమర్థ్ కన్వీనర్ శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాయలసీమలో అపారమైన సహజ, మానవ వనరులు ఉన్నాయని, వాటిని సద్వినియోగం చేసుకుంటూ సమగ్రాభివృద్ధి సాధించాల్సిన అవసరం ఉందని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా రాయలసీమలో పరిశ్రమల స్థాపన, ఉపాధి అవకాశాల విస్తరణ, సహజ వనరుల సద్వినియోగం, పెట్టుబడుల ఆకర్షణ, విద్యా-పరిశోధన రంగాల అభివృద్ధి, యువతలో నవకల్పనలను ప్రోత్సహించడం వంటి అంశాలపై విస్తృతంగా చర్చించారు. ప్రాంతీయ అభివృద్ధికి ప్రభుత్వ విధానాలు, భవిష్యత్ అవకాశాలపై నిపుణులు తమ అభిప్రాయాలు వెల్లడించారు. అలాగే వివిధ విశ్వవిద్యాలయాల ప్రొఫెసర్లు, పరిశోధకులు, రీసెర్చ్ స్కాలర్లు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు, పారిశ్రామిక వేత్తలు, మేధావులు, యువత పెద్ద సంఖ్యలో హాజరై రాయలసీమ భవిష్యత్ అభివృద్ధిపై తమ సూచనలు, అభిప్రాయాలు వెల్లడించారు. మూడు సెషన్లలో సాగిన ఈ సదస్సుల్లో రాయలసీమ అభివృద్ధిపై విస్తృత చర్చలు జరిగాయి. రాయలసీమ అభివృద్ధికి సంబంధించిన కీలక అంశాలపై నిపుణులు, శాస్త్రవేత్తలు, పరిపాలనా అధికారులు తమ అభిప్రాయాలు వెల్లడించారు. డాక్టర్ ఎస్. సిద్ది రాజు అధ్యక్షతన జరిగిన తొలి శాస్త్రీయ సదస్సులో రాయలసీమలో పారిశ్రామికాభివృద్ధికి అవసరమైన వనరులు, అవకాశాలు, సవాళ్లపై చర్చించారు. డాక్టర్ వై. కేశవ రెడ్డి ప్రాంతంలోని సహజ వనరులు, పారిశ్రామిక అవకాశాలు, పెట్టుబడులకు అనుకూల పరిస్థితులను వివరించారు. డాక్టర్ బులుసు శ్రీనివాస్ గనులు, ఖనిజ ఆధారిత పరిశ్రమల అభివృద్ధి, విధానపరమైన అంశాలపై విశ్లేషణాత్మకంగా వివరించారు. వైఎస్ఆర్ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ యూనివర్సిటీ ఉపకులపతి ప్రొఫెసర్ బి. జయరామి రెడ్డి అధ్యక్షతన జరిగిన రెండో సదస్సులో సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల (ఎంఎస్ఎంఈ) అభివృద్ధి, క్లస్టర్ విధానాలపై చర్చ జరిగింది. ముజీబుద్దీన్ ఔషధ, రసాయన పరిశ్రమల విస్తరణ అవకాశాలు, ఎదురవుతున్న సవాళ్లను వివరించారు. డాక్టర్ ఎస్. లింగమూర్తి ఎంఎస్ఎంఈల బలోపేతం, పారిశ్రామిక క్లస్టర్ల ఏర్పాటు ద్వారా ఉపాధి అవకాశాల పెరుగుదలపై మాట్లాడారు. ఐఐటీ తిరుపతి డైరెక్టర్ ప్రొఫెసర్ కె.ఎన్. సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన మూడోశాస్త్రీయ సదస్సులో పర్యావరణ పరిరక్షణ, పునరుత్పాదక ఇంధన వనరుల వినియోగంపై చర్చ జరిగింది. సి. అచలేందర్ రెడ్డి అభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ రెండూ పరస్పర పూరకాలని, రెండింటి మధ్య సమతుల్యత అవసరమని వివరించారు. ఎం. శ్రీహరి పారిశ్రామిక అభివృద్ధికి భూగర్భ జలాల సక్రమ వినియోగం, నీటి సంరక్షణ అత్యంత కీలకమని సూచించారు. రాయలసీమ పారిశ్రామికాభివృద్ధి, పెట్టుబడుల ఆకర్షణ, ఉపాధి కల్పన, పర్యావరణ పరిరక్షణ, వనరుల సద్వినియోగం వంటి అంశాలపై నిపుణులు చేసిన సూచనలు ప్రాంత భవిష్యత్ అభివృద్ధికి మార్గదర్శకంగా నిలుస్తాయని సదస్సు నిర్వాహకులు పేర్కొన్నారు.







# అంబేద్కర్ ఆశయాలతో పని చేయాలి


ఆర్‌పిఐ జాతీయ నేత డా॥ వెంకటస్వామి




కడప జూన్ 06(మనం న్యూస్) రాజ్యాంగ నిర్మా త,భరత మాత ముద్దు బిడ్డ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలతో ప్రతి ఒక్కరూ పని చేయాలని రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా (అత్వాలే) జాతీయ వర్కింగ్ కమిటీ ప్రెసిడెంట్ డా ఎం వెంకటస్వామి పిలుపు నిచ్చారు. శనివారం బెంగళూరు నాగసేన ప్రాంతంలో ఆ పార్టీ దక్షిణ రాష్ట్రాల అధ్యక్షుడు ఎన్‌డి అజయ్ ప్రసన్న ఆధ్వర్యంలో కార్యాలయంలో ఏర్పాటు చేసిన ముఖ్యకార్యకర్తల సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. స్వాతంత్ర్యం వచ్చి 76 సంవత్సరాలు కావస్తున్నప్పటికీ దళితులు, గిరిజన, బడుగు బలహీన వర్గాల సంక్షేమం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉందని చెప్పారు. కావున ప్రతి కార్యకర్త అంబేద్కర్ ఆలోచ నా విధానాన్ని పేద ప్రజల వద్దకు తీసుకెళ్లాలని సూచించారు. ఇందులో భాగంగా ఆ పార్టీ మీడియా చైర్మన్‌గా జ్యోతి జార్జ్, లీగల్ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నాగదాసరి విజయ్ భాస్కర్, రాయలసీమ వర్కింగ్ కమిటీ ప్రెసిడెంట్‌గా దర్శి లక్ష్మీ చెన్న కేశవ రావు లను ఎన్నుకోగా వెంకట స్వామి తన చేతుల మీదుగా నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమకు అన్ని రకాలుగా సహకరించిన ఆర్‌పిఐ అధినాయకులైన డా ఎం వెంకట స్వామికి అజయ్ ప్రసన్న కు ధన్యవాదాలు తెలిపారు.

# ఓటర్ జాబితా ప్రత్యేక సవరణ (సర్) కోసం ఇంటింటికి బిఎల్‌ఓలు

సిద్దవటం తహసీల్దార్ విజయ్‌కుమార్



సిద్దవటం జూన్ 6 (మనం న్యూస్) ఓటర్ జాబితా ప్రత్యేక సవరణ(సర్) కోసం ఇంటింటికి బిఎల్‌ఓలు రానున్నారని ప్రజలు సహకరించాలని సిద్దవటం తహసీల్దార్ విజయ్‌కుమార్ తెలిపారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో శనివారం ఆయన మాట్లాడుతూ ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు 2002 ఓటర్ జాబితాను 2025 ఓటర్ జాబితాతో మ్యాపింగ్ చేయడం జరుగుతుందన్నారు. సిద్దవటం మండలంలో 31,366 ఓట్లు ఉండగా ఇప్పటి వరకు 62.5 శాతం మ్యాపింగ్ పూర్తయ్యిందన్నారు. మండలవ్యాప్తంగా ఈ నెల 15 నుంచి వచ్చే నెల 14 వరకు ఇంటింటికి బిఎల్‌ఓ లు వచ్చి ఎన్యుమరేషన్ ఫామ్‌తో అర్హులైన ఓటర్లను మ్యాపింగ్ చేయడం జరుగుతుందన్నారు. 18 సంవత్సరాలు వయసు ఉన్న వారి ఓట్లను చేర్చడం జరుగుతుందని చనిపోయిన, వలసదారుల, భోగస్ ఓట్లను తొలగించడం జరుగుతుందని తహసీల్దార్ తెలిపారు.

# విజయవాడ ఆర్టీసీ విశ్వబ్రాహ్మణ సత్రంపై అపోహలు వద్దు

వ్యవస్థాపకులు భరోసా




బ్రహ్మంగారిమఠం జూన్ 6 మనం న్యూస్ : మండల కేంద్రంలోని పోలేరమ్మకు పోవు దారి యందు ఏర్పాటు చేసిన విజయవాడ ఆర్టీసీ విశ్వబ్రాహ్మణ అన్నదాన సత్రం పై అపోహలు పడాల్సిన అవసరం లేదని సత్రం వ్యవస్థాపకులలో ఒకరైన వల్లభా పురపు నాగేంద్ర కుమార్ తెలియజేశారు. శనివారం ఆయన విలేకరులతో మాటా ్లడుతూ బ్రహ్మంగారిమఠం మండల కేంద్రంలో స్టేట్ బ్యాంక్ ఎదురుగా 70 సెంట్లలో విజయవాడ ఆర్టీసీ అన్నదాన సత్రం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అయితే ఈ సత్రాన్ని శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాలను బాడుగకు ఇచ్చారని, ఆ కళాశాల గడువు జూలై 31వ తేదీ నాటికి ముగుస్తుందని వారు తెలిపారు. ఇకనుంచి ఎవరికి బాడుగకు కానీ కళాశాలలకు గాని అవసరాలకు గాని బాడుగులకు ఇచ్చేది లేదని వారు ఖరాకండిగా తెలియజేశారు. కావున చందాదారులు గాని,వర్గీయులు గాని ఎలాంటి అపోహలు పడాల్సిన అవసరం లేదని ఆయన భరోసా ఇచ్చారు. ఆగస్టు 1 నుంచి యధావిధిగా అన్నదాన సత్రానికి సంబంధించిన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జీవి సత్యనారాయణ,రూము దాత రత్నగిరి తదితరులు పాల్గొన్నారు.

# పుల్లంపేట ఎస్‌బివిడి సభా పాఠశాలలో బడి పిలుస్తుంది కార్యక్రమం

పుల్లంపేట జూన్ 6 (మనం న్యూస్) రైల్వే కోడూరు నియోజకవర్గం లోని ఎస్ బి వి డి సభ పాఠశాల లో శనివారం బడి పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా ముఖ్యఅతిథిగా పాల్గొన్న రైల్వే కోడూరు నియోజకవర్గ శాసనసభ్యులు అరవ శ్రీధర్ టిడిపి యువనేత ముక్కా సాయి వికాస్ రెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి కెవిఎస్ కుమార్, ఎంపీడీవో జయశ్రీ ప్రభుత్వ పాఠశాలలో చదవండి మీ భవిష్యత్తుకు పునాది వేసుకోండిలిఉచిత విద్య ద్వారా పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు అండగా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం పుల్లంపేట మండలంలో పలు హైస్కూలలో పదవ తరగతి పరీక్ష ఫలితాలలో ప్రభుత్వ పాఠశాలల్లో చదివి అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థిని విద్యార్థుల కు ప్రతిభ పురస్కార్ అవార్డులు అందజేసిన ఎమ్మెల్యే అరవ శ్రీధర్, ముక్కా సాయి వికాస్ రెడ్డి, అధికారులు సాంస్కృతిక కార్యక్రమాలను ప్రదర్శిం చిన విద్యార్థినిలు జిల్లాలో 36 మండలాలకు 36 రోజులు ఇంటింటికి ప్రచార రథం మన సంకల్పం విద్యా ప్రగతి ప్రభుత్వ బడికి చలో చలో నినాదంతో బడి పిలుస్తుంది కార్యక్రమంబడి పిలుస్తుంది కార్యక్రమంలో ఎమ్మెల్యే అరవ శ్రీధర్ పిలుపు







తిరుపతి జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గ పరిధిలోని పుల్లంపేట ఎస్ బి వి డి సబా పాఠశాల నందు పుల్లంపేట మండల విద్యాశాఖ సహకారం తో తిరుపతి జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీ కెవిఎస్ కుమార్ ఆధ్వర్యంలో జిల్లాలోని 36 మండలాలకు 36 రోజులు బడి పిలుస్తుంది కార్యక్రమంలో భాగంగా 36వ రోజు రైల్వే కోడూరు నియోజకవర్గ శాసనసభ్యులు ఆరవ శ్రీధర్, రైల్వే కోడూరు నియోజకవర్గ టిడిపి పార్టీ ఇంచార్జ్ & kuda చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి తనయుడు యువనేత ముక్క సాయి వికాస్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమం లో భాగంగా 2026వ సంవత్సరంలో పుల్లంపేట మండలంలో పదవ తరగతి పరీక్ష లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థినీ విద్యార్థులకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మ కంగా ఇస్తున్న ప్రతిభ పురస్కార అవార్డులను అరవ శ్రీధర్ ముక్కా సాయి వికాస్ రెడ్డి ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా అరవ శ్రీధర్గారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన బడి పిలుస్తుంది కార్యక్ర మంలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని ఈ కార్యక్రమం ముఖ్యఉద్దేశం ఎవరైతే బడికి రాకుండా ఇంటి దగ్గరే ఉండిపోయినటువంటి పిల్లలకు ప్రభుత్వ పాఠశాలలో అన్ని సౌకర్యాలతో కూడిన ఉచిత విద్య ను అందించే మంచి ఉద్దేశంతో ఈ కార్యక్రమం ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఉపముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టడం జరిగిందని,ఈ కార్యక్రమం ద్వారా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం తల్లికి వందనం పథకం ద్వారా విద్యార్థిని విద్యార్థుల తల్లుల బ్యాంక్ అకౌంట్లో 15000 రూపాయలను జమ చేస్తుందని, అంతేకాకుండా ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థిని విద్యార్థులకు ఉచిత స్కూలు యూనిఫామ్ బూట్లు, నోట్బుక్కులు, టెక్స్ట్ బుక్కులు, మధ్యాహ్నం డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం ద్వారా విద్యార్థిని విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందిస్తూ మంచి అధ్యాప కుల ద్వారా విద్యను అభ్యసించే విధంగా అన్ని కూర్పులు చేయడం జరిగిందని తద్వారా ప్రవేటు పాఠశాలలు ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసిం చడం ముద్దు అనే విధంగా కార్యరూపం దాల్చడం జరిగిందని కావున బడి పిలుస్తుంది ప్రచార రథం ద్వారా గ్రామ గ్రామాన ఈ రథం ద్వారా పిల్లల తల్లిదండ్రులకు మరియు పిల్లలకు అవగాహన కల్పిస్తూ కొనసాగుతుందని కావున బడికి రాని పిల్లలు ఈ విద్యా సంవత్సరంలో ప్రభుత్వ పాఠశాలలో చేరి మీ యొక్క భవిష్యత్తుకు పునాది వేసుకోవాలని ఆయన ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ముక్కా సాయివికాస్‌రెడ్డి మాట్లా డుతూ బడి పిలుస్తుంది కార్యక్రమం అనేది రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిందని తద్వారా ఎవరైతే బడికి రాకుండా ఇళ్ల వద్ద ఉన్న పిల్లలకు మంచి విద్యను అభ్యసించడానికి ఈ యొక్క కార్యక్రమంలో పిల్లల భవిష్యత్తుకు పునాది వేసిన వాళ్లమవుతామని రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ఆలోచించి ఈ కార్యక్రమాన్ని చేపడం జరిగిందని ఆయనఈసందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్ర మంలో మండల విద్యాశాఖ అధికారులు, ఎన్డీఏ కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ

చెక్కుల పంపిణీలో పాల్గొన్న రైల్వే కోడూరు నియోజకవర్గ శాసనసభ్యులు అరవ శ్రీధర్, టిడిపి యువ నేత ముక్కా సాయి వికాస్ రెడ్డి



రైల్వే కోడూరు, జూన్ 06, మనం న్యూస్ : తిరుపతి జిల్లా రైల్వే కోడూరు మండల పరిధిలోని సెట్టిగుంట, యానాదిపల్లి, ఉప్పరపల్లి, మాధవరం పోడు, మైసూరు వారి పల్లి, సురపు రాజు పల్లి, రెడ్డివారిపల్లి, గుండాలపల్లి, తురకపల్లి, బయనపల్లి, ఓబనపల్లి, ఉర్లగట్టుపోడు, బుడుగుంటపల్లి, వివి కండ్రిక ప్రాంతాల్లో రైల్వే కోడూరు నియోజకవర్గ శాసనసభ్యులు అరవ శ్రీధర్, రైల్వే కోడూరు నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్, కూడా చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి తనయులు, టిడిపి యువనేత ముక్కా సాయి వికాస్ రెడ్డి లు సంయుక్తంగా పాల్గొని ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను లబ్ధిదారుల స్వగృహాలకు వెళ్లి స్వయంగా చెక్కులను అందజేశారు. ప్రతి లబ్ధిదారుని గ్రామానికి వెళ్లి వారి స్వగృహంలో వారిని పరామర్శించి ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ చేయడం ఆనవాయితీగా అలవర్చుకు న్నారు. ఇలా లబ్ధిదారుల ఇంటికి వెళ్లి చెక్కులు పంపిణీ చేసే విధానాన్నికి ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అరవ శ్రీధర్ మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాల ప్రజలు ఆరోగ్య సమస్యలపై ఆసుపత్రులకు వెళ్లి అప్పులు చేసి మరి చికిత్స చేసుకొని ఆ అప్పు తీర్చాలంటే ఇబ్బందులు పాలవుతున్నటువంటి వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి అనేది ఒక సంజీవిని లాంటిదని, రైల్వేకోడూరు నియోజకవర్గంలో ఐదు మండలాలలో ఎంతో మంది ప్రజలకు ఈ యొక్క ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా చెక్కులు పంపిణీ చేసి వారి యొక్క ముఖాలలో చిరునవ్వులు చూసామని కూటమి ప్రభుత్వం ద్వారా నిరంతరం ప్రజా సేవలో ప్రజా సంక్షేమానికై ప్రజా అభివృద్ధి కొరకై ముందుకు కొనసాగుతామని చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఆయన తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# వైభవంగా ఓసూరు ఎల్లమ్మ తల్లి గ్రామోత్సవం

చిట్వేలి జూన్ 6 మనం న్యూస్ ప్రతినిధి: మండల కేంద్రంలోని మైలపల్లి పంచాయతీ పరిధిలో ఓసూరు ఎల్లమ్మ తల్లి గ్రామోత్సవం వైభవంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మొదటగా ఓసూరు ఎల్లమ్మ తల్లి గ్రామోత్సవం ఎం.రాచపల్లి గ్రామంలో శు క్రవారం సాయంత్రం నుండి ప్రారంభమై శనివారం సాయంత్రం వరకు ఏడు గ్రామాలలో ఓసూరమ్మ తల్లి గ్రామోత్సవం భక్తుల నడుమ కన్నుల విందుగా నిర్వహించడం జరిగింది.

తదుపరి పలు దేవతల వేషధారణలు, విజయవాడ నుండి వచ్చిన డప్పు వాయిద్యాలు గ్రామాలలో భక్తులను అలరించాయి. ఎంతో భక్తిశ్రద్ధలతో శ్రీ ఓసూరు ఎల్లమ్మ తల్లి గ్రామోత్సవం వైభవంగా నిర్వహించారు. శనివారం రాత్రి సితార ఆర్కెస్ట్రా వారిచే డాన్స్ ప్రోగ్రాం ఘనంగా నిర్వహించడం జరిగింది.







# కడపలో సమాజ భాగస్వామ్యంతో సుస్థిరత కార్యక్రమాలు నిర్వహించిన దాల్మియా భారత్ - ప్రపంచ పర్యావరణ దినోత్సవ వేడుకలు







కడప, జూన్ 6 మనం న్యూస్

పర్యావరణ పరిరక్షణ, సుస్థిర అభివృద్ధిపై తన నిబద్ధతను చాటుతూ దేశంలోని ప్రముఖ సిమెంట్ తయారీ సంస్థలలో ఒకటైన దాల్మియా భారత్ లిమిటెడ్ కడపలో ప్రపంచ పర్యావరణ వారోత్సవం--2026ను నిర్వహించింది. పర్యావరణ బాధ్యత, సుస్థిర జీవన విధానాలను ప్రోత్సహించే లక్ష్యంతో చేపట్టిన అవగాహన, సామాజిక భాగస్వామ్య కార్యక్రమాల ద్వారా ఈ వేడుకలను నిర్వహించారు. గ్రామస్తులు, సంస్థ ఉద్యోగులు, స్థానిక ప్రజలు కలిపి 250 మందికి పైగా ఈ కార్యక్రమాల్లో పాల్గొని పర్యావరణ పరిరక్షణ, వాతావరణ బాధ్యతల దిశగా సమిష్టి కృషికి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా కడప యూనిట్ హెడ్ అర్పన్ దిలీప్‌కుమార్ పరేఖ్ మాట్లాడుతూ, "బలమైన సమాజాల నిర్మాణానికి మరియు సుస్థిర భవిష్యత్తును సాకారం చేసుకోవడానికి పర్యావరణ పరిరక్షణ అనేది అత్యంత ప్రాథమికమైనది. దాల్మియా భారత్‌లో మేము బాధ్యతాయుతమైన విధానాలు మరియు సమాజ భాగస్వామ్యం ద్వారా దీర్ఘకాలిక పర్యావరణ, సామాజిక విలువలను సృష్టించేందుకు కట్టుబడి ఉన్నాము. ప్రపంచ పర్యావరణ దినోత్సవం ఈ నిబద్ధతను మరోసారి పునరుద్ఘాటించడానికి, అలాగే ప్రతి ఒక్కరికీ మరింత పచ్చదనంతో కూడిన, మరింత సుస్థిరమైన భవిష్యత్తు నిర్మాణం దిశగా సమిష్టి చర్యలకు ప్రేరణ కల్పించడానికి ఒక అవకాశాన్ని అందిస్తుంది" అని తెలిపారు. వేడుకల్లో భాగంగా, పర్యావరణ పరిరక్షణ మరియు సుస్థిర జీవన విధానాలపై దృష్టి సారించిన అవగాహన కార్యక్రమాల ద్వారా స్థానిక సమాజాన్ని భాగస్వామ్యం చేస్తూ, సంస్థ నవాబుపేట మరియు పెద్దకోమర్ల గ్రామాల్లో పలు కార్యక్రమాలను నిర్వహించింది. సహజ వనరులను పరిరక్షించడం, పర్యావరణ బాధ్యతతో కూడిన పద్ధతులను అవలంబించడం యొక్క ప్రాముఖ్యతను తెలియజేస్తూ నిర్వహించిన నుక్కడ్ నాటక్ ద్వారా అవగాహన కార్యక్రమంలో సుమారు 160 మంది గ్రామస్తులు పాల్గొన్నారు. సంస్థ మొక్కల పెంపక కార్యక్రమాన్ని కూడా చేపట్టి, అందులో భాగంగా పాల్గొన్న వారికి 50 మొక్కలను పంపిణీ చేసింది. అదనంగా, ఇంటి ఆవరణల్లో మొక్కలు నాటడాన్ని మరియు సమాజం ఆధ్వర్యంలో హరిత కార్యక్రమాలను ప్రోత్సహించే లక్ష్యంతో రానున్న రోజుల్లో మరో 450 మొక్కలను పంపిణీ చేయాలని ప్రణాళిక రూపొందించింది. పర్యావరణ పరిరక్షణ పట్ల తన నిబద్ధతను మరింత బలోపేతం చేస్తూ, దాల్మియా భారత్ ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి (ఏపీపీసీబీ) కడప ప్రాంతీయ కార్యాలయంతో కలిసి వొంటిమిట్టలోని చారిత్రక శ్రీ కోదండ రామస్వామి ఆలయంలో పర్యావరణ అవగాహన మరియు కార్యాచరణ కార్యక్రమాన్ని కూడా నిర్వహించింది. ఈ కార్యక్రమంలో భాగంగా, ప్లాస్టిక్ రహిత పద్ధతులను ప్రోత్సహించేందుకు స్థానిక కిరాణా దుకాణాలకు పర్యావరణహిత కాగితపు సంచులను సంస్థ పంపిణీ చేసింది. అలాగే, బాధ్యతాయుతమైన వ్యర్థాల నిర్వహణ మరియు సమాజ భాగస్వామ్యాన్ని ప్రోత్సహిస్తూ ఆలయ ప్రాంగణమంతటా భారీ స్థాయిలో పరిశుభ్రత కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ కార్యక్రమాలు పర్యావరణ పరిరక్షణ దిశగా సమిష్టి చర్యలను ప్రోత్సహించడంతో పాటు, సుస్థిరత సంస్కృతిని పెంపొందించే లక్ష్యంతో రూపొందించబడ్డాయి. సుస్థిర అభివృద్ధికి కట్టుబడి ఉన్న సంస్థగా, దాల్మియా భారత్ తన కార్యకలాపాల కేంద్రబిందువుగా పర్యావరణ పరిరక్షణను ఉంచింది. పునరుత్పాదక ఇంధన వినియోగాన్ని ప్రోత్సహించడం, కార్బన్ ఉద్గారాల ముద్రను తగ్గించడం, జీవ వైవిధ్య పరిరక్షణ, నీటి సానుకూలత (వాటర్ పాజిటివిటీ) సాధించడం మరియు పర్యావరణహిత తయారీ విధానాలను అమలు చేయడం వంటి కార్యక్రమాల ద్వారా సంస్థ తన సుస్థిరత లక్ష్యాల సాధన దిశగా అర్థవంతమైన పురోగతిని కొనసాగిస్తోంది.

## గ్రామదేవత పోలేరమ్మ పేరు యధావిధిగా కొనసాగించాలి

### మాజీ వార్డ్ మెంబర్ వజ్రాల బ్రహ్మయ్య డిమాండ్



బ్రహ్మంగారిమఠం జూన్ 6 మనం న్యూస్: మండలంలో వెలసి ఉన్న గ్రామ దేవత పోలేరమ్మ తల్లి దేవత పేరును మార్చడం సోషనీయం . బ్రహ్మంగారి మఠం మేనేజర్ ఈశ్వరయ్య చారికి కందిమల్లయ్య పల్లి గ్రామ దేవత పోలేరమ్మ పేరును మార్చే హక్కును ఎవరిచ్చారు అని మాజీ వార్డ్ మెంబర్ బ్రహ్మయ్య ధ్వజమెత్తారు. బ్రహ్మంగారి కాల జ్ఞానంలో ఉన్న పేరును తొలగించి కనుమ పోలేరమ్మని పెట్టడంతో కందిమల్లపల్లి గ్రామ ప్రజలు మరియు చుట్టు పక్కల ప్రాంతాల భక్తుల మనోభావాలు దెబ్బతింటున్నాయని ఆయన పేర్కొన్నారు. కాలజ్ఞానం లో ఉన్న పేరును యధావిధిగా గ్రామ దేవత పోలేరమ్మ పేరు కొనసాగించాలని వజ్రాల బ్రహ్మయ్య ఆశాభావం వ్యక్తం చేశారు.

## చిట్వేలి తాసిల్దారుగా నరసింహారావు బాధ్యతలు



చిట్వేలి జూన్ 6 మనం న్యూస్ ప్రతినిధి: చిట్వేలి మండల తాసిల్దారుగా ఎస్వి. నరసింహారావు బాధ్యతలు చేపట్టారు. తిరుపతి కలెక్టరేట్‌లో విధులు నిర్వహిస్తున్న ఆయన బదిలీపై శనివారం చిట్వేలి కి వచ్చారు. గతంలో ఇక్కడ పనిచేసిన తాసిల్దార్ స్పందన కేవీపీ పురానికి బదిలీ కావడంతో ఆమె స్థానంలో నరసింహారావు నియమితుల య్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు, పెన్షన్లు, అందేలా కృషి చేస్తానన్నారు. భూ సంబంధిత సమస్యల పరిష్కారంతో పాటు రీసర్వే కార్యక్రమాలను సకాలంలో పూర్తి చేస్తామని తెలిపారు.


## ప్రభుత్వ భూములను ఆక్రమిస్తే చట్టపరమైన చర్యలు తప్పవు: ఎమ్మార్వో



రైల్వేకోడూరు, జూన్ 06, మనం న్యూస్ :తిరుపతి జిల్లా రైల్వే కోడూరు మండల పరిధిలో ఎక్కడైనా ప్రభుత్వ భూములను ఆక్రమించాలని చూస్తే ల్యాండ్ గ్రాబింగ్ యాక్ట్ ద్వారా కేసులు పెట్టడం జరుగుతుందని ఓ ఆక్రమణదారులకు రైల్వేకోడూరు మండలం తహసిల్దార్ కోనేటి అమర్నాథ్ హెచ్చరికలు జారీ చేశారు. అంతేకాకుండా శనివారం నాడు గంగరాజుపురం నందు వంక పోరంబోకు స్థలం ఆక్రమణకు గురవుతుందని సమాచారం అందుకున్న ఎమ్మార్వో మండల ఆర్ ఐ మరియు వీఆర్వోలను పంపి భూ ఆక్రమణ ను అడ్డుకొని ఆక్రమణదారులకు హెచ్చరికలు జారీచేసి ఇకమీదట ఇలాంటి భూ ఆక్రమణలు జరిగితే చట్టపరమైన చర్యలు తప్పవని తెలియజేసినట్లు ఓ ప్రకటన ద్వారా ఎమ్మార్వో తెలియజేశారు.

## పెనగలూరు తహసీల్దార్‌గా బాధ్యతలు స్వీకరణ

పెనగలూరు(జూన్06),మనంన్యూస్:పెనగలూరు మండల తహసీల్దార్‌గా ఎకే ప్రేమ్ కుమార్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఈయన శ్రీకాళహస్తి నుంచి పెనగలూరు మండలానికి బదిలీపై వచ్చారు. సిబ్బంది సహకారంతో రెవెన్యూ సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తామని చెప్పారు. తహసీల్దార్ కు రెవెన్యూ అధికారులు పూలబుకేలు ఇచ్చి ఘన స్వాగతం ఫలికారు. ఈ కార్యక్రమంలో డిటి సుమని, మండల సర్వేయర్ వాసు దేవ రెడ్డి, ఆర్ ఐ రామ్మోహన్, సీనియర్ అసిస్టెంట్ నవీన్, సిబ్బంది పాల్గొన్నారు.





## క్యాంపర్ వాహనం ఢీకొని దుర్మరణం చెందిన ద్విచక్ర వాహనదారుడు

ముద్దనూరు, జూన్, 06, (మనం న్యూస్):

మండలం లోని ఓబులాపురం గ్రామ సమీపంలో ని కడప - తాడిపత్రి ప్రధాన జాతీయ రహదారిలో శనివారం ఓబులాపురం గ్రామానికి చెందిన కత్తి మారుతి(30) తన ద్విచక్ర వాహనంలో కొండాపురం నుంచి ముద్దనూరు వైపు వస్తుండగా వెనక నుంచి వేగంగా మహేంద్ర క్యాం పర్ వాహనం ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టడంతో ఘటనా స్థలంలోనే దుర్మ రణం చందగా, ప్రమా దానికి కారణమైన క్యాంపర్ వాహనం, డ్రైవర్ ఆగకుండా వెళ్ళిపోయిన ఘటన చోటుచేసుకుంది. స్థానికులు, కుటుంబ సభ్యుల వివరాల మేరకు మృతునికి ఇటీవలే మూడు నెలల క్రితం వివాహం అయిందని ఉద్యోగరీత్యా భార్య,భర్తలు ఇద్దరూ బెంగళూరులో నివాసం ఉంటూ తండ్రి ఆరోగ్య పరిస్థితి బాగాలేక వైద్యం నిమిత్తం తండ్రిని వైద్యశాలకు తీసుకు వెళ్లడానికి బస్సు ఎక్కించి తిరుగు ప్రయాణ సమయంలో ఈ సంఘటన చోటు చేసుకోవడంతో అటు కుటుంబ సభ్యులలో, గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. ఘటన స్థలాన్ని జమ్మలమడుగు డిఎస్పి వెంకటేశ్వరరావు, స్థానిక సీఐ నగేష్ బాబు ఘటన స్థలాన్ని పరిశీలించి, క్యాంపర్ వాహనాన్ని, డ్రైవర్ ను అదుపులోకి తీసుకోవడానికి ప్రత్యేక బృందాలను ఏర్పరిచినట్లు వివరించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు పేర్కొన్నారు.


## అంగన్వాడీ కార్యకర్తలకు ఏఐ ఆధారిత ఈసీడి స్కానింగ్‌పై శిక్షణ




పెనగలూరు(జూన్ 06),మనం న్యూస్:పెనగలూరు మండల స్థాయిలో అంగన్వాడీ కార్యకర్తలకు ఏఐ ఆధారిత కృత్రిమ మేధస్సు శిక్షణ కార్యక్రమాన్ని చిట్వేలి సిడిపివో నిర్మల జ్యోతి ఆధ్వర్యంలో నిర్వహించారు. శనివారం పెనగలూరు ఉన్నత పాఠశాలలో మండల పరిధిలోని 68 మంది అంగన్వాడి కార్యకర్తలకు శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా సిడిపిఓ నిర్మల జ్యోతి మాట్లాడుతూ పిల్లల ఎదుగుదల, అభివృద్ధిలో ఏర్పడే సమస్యలను ప్రారంభ దశలోనే గుర్తించి తగిన చర్యలు తీసుకునేందుకు ఏఐ ఆధారిత ఈసిడి స్క్రీనింగ్ విధానం ఎంతగానో ఉపయోగ పడుతుందని చెప్పారు. డాక్టర్ మహమ్మద్ తౌషిప్ మాట్లాడుతూ ఈసిడి స్క్రీనింగ్ విధానం చిన్నారుల శారీరిక మానసిక పరిస్థితి, సామాజిక అభివృద్ధిని అంచనా వేసే పద్ధతులపై అంగన్వాడీ కార్యకర్తలకు అవగాహన కల్పించడంపై కలిగే ఉపయోగాల గురించి వివరించి చెప్పారు. ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్లు వసుంధరమ్మ, విజయకుమారి, సురేఖ రాణి, ఏఎన్ఎం విజయమ్మ, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## కోదండ రామునికి స్నపన తిరుమంజన సేవ

ఒంటిమిట్ట జూన్ 6 (మనం న్యూస్) : రెండవ అయోధ్యగా పేరుగాంచిన ఒంటి మిట్ట కోదండ రామాలయంలో స్వామి వారికి స్నపన తిరుమంజన సేవ నిర్వహించారు. టిటిడి అధికారులు ఆల యంలోని రంగ మండపం చుట్టూ ప్రదక్షణ



లు గావించారు. వారస్వామి వారికే పట్టు వస్త్రాలు, గజ మాలలు సమర్పించారు. అర్చకులు శాస్త్రోక్తంగా పూజలు నిర్వల్లహించారు. స్వామి వారిని సుందరంగా అలంకరిం చారు. దర్శనార్థం భక్తులను అనుమతింపచేసి తీర్థ ప్రసా దాలు అందజేశారు.ఈ కార్య క్రమంలో టిటిడి అధికారులు, భక్తులు పాల్గొన్నారు.